శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

అటవీశాఖ ప్లాంటేషన్ పరిశీలించిన విజిలెన్స్ అధికారులు

ఉదయగిరి ఆగష్టు 23 ప్రభాతవార్త మండలకేంద్రమైన ఉదయగిరిలో అటవీశాఖ రేంజి పరిధిలోని ప్లాంటేషన్ పనులను స్టేట్ విజిలెన్స్ డిఎఫ్ఒ రవిశంకర్ శర్మ బుధవారం పరిశీలించారు.రేంజి పరిధిలోని ఉదయగిరి దుత్తలూరు మండలాలలో ఎర్రచందనం,ఉసిరి,వేప,నేరుడు, వివిద రకాల మొక్కల ప్లాంటేషన్ పనులను పరిశీలించారు.అన్ని రకాల మొక్కల చుట్టు వైశాల్యం పొదవు,క్షుణంగా తనీఖీ చేసి కొలతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పిసిసిఎప్ ఎపి మంగళగిరి అధికారుల ఆదేశాల మేరకు ఉదయగిరి రేంజి పరిధిలో (కంపా) స్కీంకింద చేపట్టిన ప్లాంటేషన్ పనులలో బాగంగా గుండె మడకల ,ఏరు కొల్లు వద్ద వున్న నాలుగో సంవత్సర పోషణ ఎర్రచందనం ప్లాంటేషన్,నర్రవాడ వద్ద ఉన్న రెండో సంవత్సర ప్లాంటేషన్,ఉదయగిరి మండలం బండగాని పల్లి వద్ద ఉన్న నాలుగో సంవత్స ప్లాంటేషన్,దుర్గంపల్లి సెంట్రల్ నర్సరీనందు చేపట్టిన లక్ష మొక్కల పెంపకాన్ని తనీఖీ చేశామన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బందికి తగు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు.ఉదయగిరి రేంజి అధికారి ఉమామహేశ్వరరెడ్డి,విజిలెన్స్ రేంజి అధికారి శంకరయ్య, డిప్యూటి రేంజి ఆఫీసర్ టి .శ్రీనివాసులు,పారెస్టు సెక్షన్ ఆఫీసర్ బి.శ్రీనివాసులు,బీట్ ఆఫీసర్స్ ఓం ప్రకాష్,ప్రసాద్ ,లక్ష్మీ ప్రసన్న తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

రాబోయేది వైసీపీ ప్రభుత్వమే : ఎంపీ ఆదాల

నెల్లూరు సిటీ, ఆగష్టు 23,ప్రభాతవార్త రాబోయేది మళ్లీ వైసీపీ ప్రభుత్వమేనని ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 31, 28వ డివిజన్‌లలో పైపులైన్, రోడ్ల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆరు నెలల్లో అధికారంలోకి వస్తుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. రాబోయేది వైసీపీ ప్రభుత్వ మేనని, ఇందులో ఎటువంటు అనుమానం లేదని స్పష్టం చేశారు. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు సమర్ధవంతంగా పనిచేస్తున్నాయన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో 31వ డివిజన్‌లో 8 కోట్ల రూపాయలతో పనులు చేపట్టామని తెలిపారు. కోటి 10 లక్షల రూపాయలు మంజూరుతో రోడ్లు, డ్రైన్లు వేస్తామని తెలిపారు. తమ ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాలలను పునరుద్ధరించడమే కాకుండా ఎన్నో సౌకర్యాలను కల్పించారని, విద్య, వైద్యాన్ని సమపాళ్లలో అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. 28వ డివిజన్‌లో రోడ్లు నిర్మాణానికి రూ.40లక్షల రూపాయలను మంజూరు చేశామని తెలిపారు. కోటి రూపాయలు ఖర్చు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు నూటికి నూరుశాతం పేదలకు అందాలనే ఉద్దేశంతో సురక్ష కార్యక్రమం చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నవీన్‌కుమార్‌రెడ్డి, బోయెళ్ళ ఆదిరెడ్డి, టీవీఎస్ కమల్, ఐరెడ్డి సుబ్బారెడ్డి నిర్వహించారు. విజయ డెయిరి చైర్మన్ రంగారెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, 31వ డివిజన్ నేతలు నవీన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ఆదిరెడ్డి, 28వ డివిజన్ నేతలు మదన్‌మోహన్‌రెడ్డి, కార్పొరేటర్లు విజయభాస్కర్‌రెడ్డి, సత్తార్, అవినాష్, గౌరీ, ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, వైసీపీ నేతలు స్వర్ణ వెంకయ్య, జడ్పీటీసీ మల్లు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జడ్పీకార్యాలయంలో ఆంధ్రకేసరి జయంతి వేడుకలు

నెల్లూరు అర్బన్,ఆగష్టు 23,ప్రభాతవార్త నెల్లూరులోని జిల్లా పరిషత్ నూతన కార్యాలయంలో ఆంధ్రకేసరి స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రకాశం పంతులు చిత్రప టానికి జడ్పీచైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, డీపీఓ సుష్మితరెడ్డిలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సింహ వాహనంపై అవదూత దర్శనం

వెంకటాచలం ఆగస్టు 23 ప్రభాతవార్త ఆరాధన ఉత్సవాల్లో భాగంగా గొలగమూడి వెంకయ్య స్వామి బుదవారం ఉదయం సింహ వాహనంపై కొలువుదీరి గ్రామంలో విహరించారు.ఇంద్ర దనస్సును కల్పించే విదంగా ఉన్న పూలతో అలకరించి సింహ వాహనంపై కొలువైన వెంకయ్య స్వామి గ్రామంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.భక్తులు అనంద పరవశంలో మునిగిపోయారు. ఓం నారాయణ, ఇది నారాయణ అంటూ భక్తులు చేసిన భజన నడుమ స్వామి ఊరేగింపు అత్యంత భక్తి శ్రద్ధలతో సాగిం ది.అంతులేని కోర్కెలకు కళ్ళాలు వేయాలంటూ స్వా మి వారు అశ్వ వాహనంపై ఆసీనులై చెబు తు న్న ట్లు భక్తులు ఆధ్యాత్మిక అనందానికి లోనయ్యారు. ఉబయకర్తలుగా వేమూరు కిషోర్‌కుమార్,నాగ వెంకట అరుణలత,వెంటసాయి, సాత్విక్ వ్యవహరించారు.

గరుడు వాహనంపై స్వామి బుదవారం రాత్రి వెంకయ్య స్వామికి విద్యుత్ కాంతుల నడుమ గరు డు వాహన సేవను కనుల పండుగా సాగింది.బాణా సంచా,కోళాటాలు భజనలు నడుమ స్వామికి వైభవంగా గరుడు వాహన సేవ నిర్వహించారు ఉబయకర్తలుగా బి,వి లక్ష్మి, హేమంత్‌రెడ్డి,(నెల్లూరు) వ్యవహరించారు. అదిక సంఖ్యలో భక్తులు గొలగ మూడికి రావడంతో గుంటూరు చెందిన వారు అన్నదాన కార్యక్రము నిర్వహించారు.

నేడే ఆరాధన మహోత్సవము ఆరాదాన ఉత్సవాలు నేడు ముగియనున్నాయి.ఆరాదన మ హోత్సవము అత్యంత వైబవంగా నిర్వహించును న్నారు.రథోత్సవము ఉదయం వైభవంగా నిర్వహించునున్నారు.ఉదయం 9 గంటలకు మంత్రి కాకా ణి గోవర్ధన్‌రెడ్డి దంపతులచే స్వామికి పట్టు వస్త్రా ములు సమర్పణ జరుగుతుంది.రాత్రి 8 గంటలకు గొలగమూడి కోనేరు నందు వెంకయ్య స్వామికి తెప్ప మహోత్సవము వైబవంగా నిర్వహించును న్నా రు.రాత్రి సాంస్కృతిక కార్యక్రము పౌరానక నాటాలు ఏర్పాటు చేయనున్నారు.

టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం ఆదర్శప్రాయం : కలెక్టర్

నెల్లూరు అర్బన్, ఆగష్టు 23,ప్రభాతవార్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో భావితరాలు పయనించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ పేర్కొన్నారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌లో ప్రకాశం పంతులు చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా, స్వాతంత్ర్య సమరయోధులుగా ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ప్రజా సేవకు అంకితమై ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయులు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆశయాలను, జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు పోవాలన్నారు. చిన్నప్పటి నుంచి ఆయన దేశం కోసం చేసిన త్యాగం, చూపిన ధైర్యం, స్థైర్యం తలమానికమని, ఆనాటి సైమన్ కమీషన్‌కు ఎదురు నిలబడి ముందు నున్న కాల్చండి అంటూ తన గుండెను చూపిన ఆంధ్రకేసరి భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. తన లాయరు వృత్తిని పక్కన పెట్టి స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న మహనీయులు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు త్యాగనిరతిని, దేశ సేవను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఉద్యోగి నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డీఆర్ఓ వెంకట నారాయణమ్మ, ఏవో షఫీ మాలిక్, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం అందరికి ఆదర్శనీయం : మేయర్

నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 23,ప్రభాతవార్త ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు దైర్య సాహసాలు, త్యాగనీరతి నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలిచాయని, సంఘసంస్కర్తగా ఆయన జీవితం అందరికి ఆదర్శనీయమని నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ కొనియాడారు. తొలుత కార్యాలయంలో ఏర్పాటు చేసిన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని కమీషనర్ వికాస్ మర్మత్‌తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో విశిష్ట వ్యక్తిగతం కలిగిన ప్రజా నాయకునిగా ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అగ్ర స్థానంలో నిలుస్తారని, అలాంటి వారి జీవితాలను ఆదర్శంగా తీసుకొని ఆశయ సాధనకు కృషి చేద్దామని తెలిపారు. నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని కష్టపడి చదివి ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన గొప్ప వ్యక్తి టంగుటూరి ప్రకాశం పంతులు అని మేయర్ కొనియాడారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వ్యస్థాపకునిగా రాష్ట్రంలో విద్యారంగానికి ఎనలేని సేవలందించారని మేయర్ ప్రశంసించారు. వివిధ రంగాలలో ఆయన సేవలను గుర్తించి ప్రకాశం బ్యారేజ్‌కు ప్రకాశం పంతులు పేరును పెట్టడం జరిగిందని మేయర్ తెలిపారు. ప్రతి ఏటా ఆ మహనీయుని జయంతిని కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని మేయర్ పేర్కొన్నారు. అదనపు కమీషనర్ శర్మద మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలను సైతం లెక్కచేయక సైమన్ కమీషనర్‌కు ఎదురొడ్డి నిలిచి ఆంధ్రకేసరిగా టంగుటూరి ఖ్యాతి పొందారని తెలిపారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణయాత్మక పాత్ర పోషించి, ఆంధ్రరాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు సేవలందించారని వివరించారు. టంగుటూరి ప్రకాశం పంతులు సేవా నిరతిని గుర్తిస్తూ ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేయడం గర్వకారణమని అదనపు కమీషనర్ తెలిపారు. డిప్యూటీ కమీషనర్ చెన్నుడు, మేనేజర్ ఇనాయతుల్లా, ఇన్ని విభాగాల ఉన్నతాధికారులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశ్రమల అనుమతిలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది

కోవూరు , ఆగస్టు23 ప్రభాతవార్త : భారత దేశంలో సింగిల్ విండో ద్వారా పరిశ్రమలకు అనుమతి వ్వడంలో ఆంధ్రప్రదేశ్ గత రెండు సంవత్సరాలుగా అగ్రస్థానంలో కొనసాగుతుందని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశం మందిరంలో బుధవారం నిర్వహించిన పరిశ్రమల శాఖ, మహిళా పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలకు సంబంధించి సింగిల్ విండో ద్వారా ఆంధ్ర ప్రదేశ్‌లో 21 రోజుల్లోనే పూర్తిస్థాయిలో అనుమతి లభిస్తుందని, దీనికి సంబంధించి పరిశ్రమల శాఖ గత రెండు సంవత్సరాలుగా అవార్డు పొందుతుందని కొనియాడారు. గత ప్రభుత్వంలో పరిశ్రమలు ఏరానపటు చేసేందుకు ఎవరైనా ముందుకు వసేనత కనీసం 8 నెలలకు పైగా సమయం పట్టేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. మహిళలు క్షేత్రస్థాయిలో పథకాల అమలుపై అవగాహన చేసుకోవాలన్నారు. ప్రధానంగా సమాజంలో ఏ వస్తువుకు డిమాండ్ ఉంది.. ఏ వస్తువుకు మార్కెటింగ్ ఉంది అనే విషాలపై పూర్తిస్థాయిలో అవగాహన పొంది, అటువంటి వాటిపై మహిళలు దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం పొదుపు మహిళలకు గ్రూపుకు రెండు లక్షల నుంచి 20 లక్షల వరకు రుణ సదుపాయం అందిస్తుందన్నారు. మహిళలు పారిశ్రామిక వేత్తలుగా మారాలన్నదే ముఖ్యమంత్రి తపన అన్నారు. ఇటువంటి శిక్షణా శిబిరాలను పొదుపు మహిళలు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా టైలరింగ్ ఎంబ్రాయిడరీలో అనేక నూతన పోడలు వస్తున్నాయని, అటువంటి వాటిపై మహిళలు దృష్టి పెట్టాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి ప్రసంగించారు. అనంతరం పలు దృశ్య శ్రవణాల ద్వారా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగిన సాధారణ మహిళలకు సంబంధించిన పలు విషయాలను సమావేశంలో పాల్గొన్న పొదుపు మహిళలకు అవగాహన కల్పించేలా దృష్టి సారించారు.

ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా తెలియజేయాలి : కలెక్టర్

నెల్లూరు అర్బన్, ఆగష్టు 23,ప్రభాతవార్త ఓటర్ల జాబితా సవరణలో రాజకీయ పార్టీలకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులకు(ఈఆర్ఓ) రాతపూర్వకంగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ రాజకీయ పారీ ల ప్రతినిధులకు సూచించారు. జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా ఇంటింటి సర్వేపై కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం వారాంతపు సమావేశం నిర్వహించారు. తప్పులు లేని, స్వచ్ఛమైన ఖచ్చితమైన ఓటర్ల జాబితా తయారీకి జిల్లా యంత్రాంగం అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నదని, అందుకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ కోరారు. ఈ సమావేశంలో కలెక్టర్ ఎం.హరినారాయణన్ మాట్లాడుతూ ఈ సారి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వారానికి ఒకసారి రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి వారి సలహాలు, సూచనలు, సమస్యలు తెలుసుకుంటున్నామన్నారు. ఓటర్లు జాబితా సవరణ పక్రియ పారదర్శకంగా చేపడుతు న్నామన్నారు. చాలా చోట్ల బీఎల్ఓలు భాగా పనిచేసున్నారని, కొన్ని చోట్ల బీఎల్ఓలతో సమస్యలు ఉన్నాయని టీడీపీ ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తేగా ఎక్కడ ఏ బీఎల్ఓతో సమస్య ఉందో స్పష్టంగా తెలియజేస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటింటి సర్వేలో బూత్ లెవల్ అధికారులతో బూత్ లెవల్ ఏజెంట్లు ఉంటే ఏ విధమైన అభ్యంతరం లేదని కలెక్టర్ వారికి స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు ప్రతినిధులు ఓటర్ల జాబితా తీసుకుని ఇంటి ఇంటికి తిరిగి తనిఖీ చేయవచ్చో లేదో ఎన్నికల సంఘం దృష్టికి తీసుకు వెళ్లి సమాధానం ఇస్తామని చెప్పారు. సురక్షితమైన, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటి నుంచి ఎన్నికల సంఘం అనేక జాగ్రత్తలు తీసుకుంటుందని కలెక్టర్ అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ మాట్లాడుతూ జూలై 21 నుండి ఆగష్టు 21 వరకు డోర్ టు డోర్ సర్వే, ఓటర్ల పరిశీలన పూర్తయిందని తెలిపారు. వచ్చిన క్లైమ్‌ను నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరిస్తున్నామన్నారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాబితా సవరణపై ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి సారించి ప్రతి వారం సమావేశాలు నిర్వహించి వివరాలను రాజకీయ పక్షాలకు తెలియజేయడం హర్షణీయమని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి ఎంవీ శేషయ్యతో పాటు, బీజేపీ జిల్లా జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, ఐఎన్‌సీ పార్టీ ప్రతినిధి కొండ అనిల్ కుమార్, తదితరులు ప్రశంసించారు. ఈ సమావేశంలో టీడీపీ ప్రతినిధులు చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, భువనేశ్వర ప్రసాద్, సీపీఐ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దయాకర్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ ధరణికుమార్ పాల్గొన్నారు.

కొండబిట్రగుంటలో ఈ నెల 25న సామూహిక వరలక్ష్మివ్రతం

బిట్రగుంట, ఆగస్టు 23 ప్రభాతవార్త బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 25న సామూహిక వరలక్ష్మివ్రతం నిర్వహిస్తున్నట్లు ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరామాల్యాద్రి, కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణలు తెలిపారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారంతో నిర్వహించే సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొనే మహిళలకు అమ్మవారి వెండి రూపు, పూజా సామాగ్రి ఉచితంగా అందజేయబడతాయని తెలిపారు. కావున భక్తులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

అక్రమ తెల్లరాయి తవ్వకాలపై అటవి శాఖ అధికారుల దాడులు

సైదాపురం ఆగష్టు 23 ప్రభాతవార్త మండల పరిధిలోని తోచాం, గులించర్ల గ్రామం సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలోకి ప్రవేశించి ఎటువంటి అనుమతులు అక్రమ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్న వాహనాలపై నెల్లూరు అటవీ శాఖ రేంజర్ ఎస్.మాల్యాద్రి సిబ్బందితో కలిసి మంగళవారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈదాడులలో రెండు జెసిబి మిషన్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా రేంజర్ మాల్యాద్రి మాట్లాడుతు గులించర్ల,తోచాం,గ్రామ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు యంత్రాలతో యదేచ్ఛగా అక్రమ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్నారని సమాచారం రావడంతో ఈ దాడులు నిర్వహించామని తెలిపారు. తోచాం అటవీ ప్రాంతంలో అదే గ్రామానికి చెందిన ఈ దాడులలో తోచాం గ్రామానికి చెందిన గంగాదర్ అనే వ్యక్తి అటవీ ప్రాంతంలోకి ప్రవేశించి జెసిబితో తెల్లరాయిని వెలికి తీసేందుకు తవ్వుతుండగా వెంటనే మిషన్ స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అదే విధంగా చాగణం గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తికి సంబందించిన జెసిబి మిషన్‌తో అటవీ ప్రాంతాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తు ఆ ప్రాంతాన్ని చదును చేస్తుండగా జెసిబి మిషన్‌ను పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.సైదాపురం మండలంలో ఎవ్వరైన అటవీ ప్రాంతంలోకి ప్రవేశించి యంత్రాలతో అక్రమ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని కోర్టుకి పెట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

చేనేతను ప్రోత్సహిద్దాం.. నేతన్నను ఆదరిద్దాం : మేయర్

నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 23,ప్రభాతవార్త చేనేత హస్తకళలను ప్రోత్సహించి వాటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కళాకారులను ప్రతి ఒక్కరూ ఆదరించాలని నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ పిలుపునిచ్చారు. స్థానిక దర్గామిట్టలోని ఎన్జీవో హోమ్ నందు శ్రీ కళాదర్శిని హ్యాండ్ లూం, హ్యాండిక్రాఫ్ట్ ఎగ్జిబిషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ మేళాను నగర పాలక సంస్థ మేయర్ బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ చేనేత, హస్తకళలపై ఆధారపడి ఎన్నో కుటుంబాలు జీవిస్తున్నాయని, మన తెలుగు రాష్ట్రాల చేనేత వస్త్రాలకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఉందని, పోచంపల్లి ఉప్పాడ, మంగళగిరి, ధర్మవరం చీరలకు దేశంలోనే వివిధ ప్రాంతాలలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి పొందాయని మేయర్ తెలిపారు. చేనేత కళాకారులకు ఇప్పటికీ కొంత ఇబ్బందులు ఎదురవుతూనే ఉన్నాయని, ముఖ్యంగా ముడిసరుకు ధరల్లో పెరుగుదల, తయారు చేసిన వస్త్రాలకు సరైన మార్కెటింగ్ సౌకర్యాలు లేకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని, అయినప్పటికి వారు ఈ వృత్తిని వదలకుండా కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో చేనేత హస్తకళ మేళా వంటి కార్యక్రమాలు చేనేత కళాకారులకు ఎంతో ఉపయోగపడతాయని, నేరుగా వారే తమ ఉత్పత్తులను విక్రయించడానికి వీలుంటుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ చేనేత హస్తకళ మేళాను సందర్శించి వారి ఉత్పత్తులను కొనుగోలు చేసి చేనేత, హస్తకళల కళాకారులను ఆదరించాలని మేయర్ ఆకాంక్షించారు. కోఆప్షన్ మెంబరు షేక్ వహిదా, తదితరులు పాల్గొన్నారు.

భారీగా మద్యం స్వాధీనం చేసుకున్న కలిగిరి పోలీసులు

కలిగిరి, ఆగష్టు28, ప్రభాతవార్త;కలిగిరి పోలీసులు బారీగా మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకున్న సంఘటన బుదవారం మండలరేంద్రమైనకలిగిరి పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగింది.యస్ఐ సూర్య ప్రకాష్‌రెడ్డి తెలిపిన వివరాలమేరకు కలిగిరి మండలం క్రాకుటూరులో బెల్ట్‌షాపులకు సంభందించి 44మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకోగా, మండల కేంద్రమైన కలిగిరిలో30మద్యం బాటిల్లను కలిగిరి పోలీసులు స్వాదీనం చేసుకొని సంభందిత వ్యక్తులపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలి పారు.కాగా ఇటీవల కాలంలో మండలంలో ఏగ్రామం లోచూసినా, ఏగొందిలో చూసినా బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగిపోతున్నట్లు ప్రజలు బహిరంగంగా చెప్పుకుంటున్నారు.పోలీసులు, ప్రొబిషన్ అదికారులు బెల్ట్ షాపులగురించి పట్టించుకోక పో వంతోనే ఇలా వీదికొక బెల్ట్ షాపు వెలసిందని ప్రజ లు బాహాటంగా చెప్పుకుంటున్నారు.కలిగిరిలో ప్రొబిషన్ కార్యాలయం ఉన్నా పేరుకుమాత్రమే పనిచేస్తుందనే విమర్శలు వస్తున్నాయి.

చంద్రయాన్-3 విజయం పట్ల కలువాయిలో సంబరాలు

కలువాయి ఆగష్టు 23 ప్రభాతవార్త 140 కోట్ల బారతీయుల కల నెరవేర్చిన మన దేశ శాస్త్రవేత్తలందరికి కలువాయి ప్రజానికం పలు సంఘాలు,యువకులు,విద్యా సంస్థలు శుభాభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా స్థానికబస్టాండ్ సెంటర్‌లో కేకు కట్ చేసి యువకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగాకలువాయి హిందు ధర్మ పరిరక్షణ సమితి ,సమరసతసేవా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతు అగ్రదేశాలకే అగ్రదేశంగా బారత్ నిలిచందని అన్నారు.ఇస్రో బృందానికి అభినందనలు తెలుపుతు ఇటువంటి విజాయాలు మరెన్నో సాధించాలని దేశ కీర్త ప్రతిష్టలు ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడింప చేయాలని వారు కోరారు.పవిత్రభారతావని విశ్వగురువు ఆవిష్కరింపబడే రోజు దగ్గరలోనే ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అదే విధంగా మండలంలోని తెలుగురాయిపురం పాఠశాలలో ప్రజా సైన్స్ వేదిక కన్వీనర్ జి.వి మురళీ కృష్ణావిస్రో బృందానికి అభినందనలు తెలుపుతు విద్యార్థులకు చంద్రయాన్-3 ప్రయోగాన్ని కీలక ఘటాన్ని టివిల ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించేలా ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమాలలో హిందూధర్మ పరిరక్షణ సభ్యులు మల్లికార్జున,రామచంద్రయ్య,విజయ్‌బాస్కర్‌రెడ్డి, యువకులు రామకిషోర్,పువ్వాడి నాగేశ్వరరావు, గోపి శంకర్, నటకల కిషోర్,వాసవీక్లబ్ మండలాద్యక్షులు సోమిశెట్టి మహేష్,శివసాయి కళాశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

సంగం లైబ్రరీలో ఆంధ్రకేసరి టంగుటూరి జయంతి

సంగం ఆగష్టు 23 ప్రభాతవార్త మండలకేంద్రమైన సంగంలోని గ్రంధాలయంలో లైబ్రరీయన్ రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రకాశం పంతులు అత్యంత బీదరికంలో పుట్టినా గొప్ప చదువులు చదివి భారష్టరై పేదరికం చదువుకు అడ్డురాదని చెప్పిన మహనీయుడు అని ప్రశంసించారు. ఆంధ్రకేసరి బ్రిటిష్ తుపాకులకు గుండె చూపిన ధైర్యవంతుడని ఆయన ప్రశంసించారు. నేటి తరానికి ఆయన స్ఫూర్తి కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

సైడ్‌డ్రైన్స్ నిర్మాణానికి శంకుస్థాపన

బుచ్చి ఆగష్టు 23 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ పరిధిలోని 16 వవార్డు అన్నానగర్‌లో సైడ్ డ్రైన్ పనులకు కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ,11 వవార్డు కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 16 వవార్డులో డ్రైన్ నిర్మాణానికి నిదులు మంజూరు చేసిన కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే చైర్‌పర్సన్ మోర్ల సుప్రజకు కూడా వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,వాలింటర్లు ఉన్నారు.

కొత్త పెన్షన్లు వెరిఫికేషన్

ఉదయగిరి ఆగష్టు 23 ప్రభాతవార్త మండలంలోని ఎంపిడిఒ కార్యాల యంలో మండలంలోని 17 పంచాయితీలకు సంబందించి కొత్తగా మంజూరు అయిన పెన్షన్లు పరిశీలనకు హాజరైన వారి నుండి పలు సర్టిఫికేట్లును పూర్తిగా పరిశీలించారు.ఈకార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఒ ఎన్ మల్లికార్జున మాట్లాడుతు కొత్తగా మంజూరు అయిన 127 నూతన పెన్షన్లును మండలంలోని 12 సచివాలయాలలో వీటికి సంబంధించిన వెరిఫికేషన్ కార్యక్రమం జరుగుతుందని బినామి సర్టిఫికేట్లుకు తావు లేకుండా నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు.అర్హులైన లబ్దిదారులకు జనవరి 1 నుండి కొత్త పెన్షన్ల పంపీణి కార్యక్రమం ప్రారంభిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో మండలాధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అత్యంత భక్తి శ్రద్ధలతో మండల పూజలు

బుచ్చి ఆగష్టు 23 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలో అత్యంత పురణా చరిత్రకలిగిన శ్రీగంగా అన్నపూర్ణస మేత కాశీ విశ్వేశ్వరస్వామి సన్నిధిలో (శివాయంలో) మహాకుంభాభిషేకం పూర్తి అయిన సందర్భంగా మండల పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు గుడ్లూరు సురేష్‌బాబుశర్మ తెలిపారు.ఈ పూజా కార్యక్రమాలు మండలం రోజులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారని ఆయన చెప్పారు.ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తులు స్వామి అమ్మవార్ల కృపకు పాత్రలు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆదాని వరల్డ్ స్కూల్ లో సిబిఎస్ఈ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం

ముత్తుకూరు,ఆగస్టు23,ప్రభాతవార్త గురువు అంటే బ్రహ్మతో సమానం అలాంటి గురువు ప్రస్తుత కాలానుగుణంగా,పరిస్థితులకు అనుగుణంగా ఎలాంటి పద్ధతులను ఉపయోగించాలో తెలియజేసే ఉపాధ్యాయ శిక్షణను ఆదాని వరల్డ్ స్కూల్లో మంగళవారం,బుధవారం నిర్వహించారు.సిబిఎస్ఈ రిసోర్స్ పర్సన్ వెలగపూడి చంద్రజ్యోతి,రూప రాణిలు ఈ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.సిబిఎస్ఈ ఉపాధ్యాయ శిక్షణను అభ్యసించడానికి ఆదాని వరల్డ్ స్కూల్ ఉపాధ్యాయ బృందంతోపాటు మరికొన్ని ఇతర సిబిఎస్ఈస్కూల్స్ అయిన ఇతాక,రైన్బో,అవెన్యూ,సిల్వర్ ఊక్స్,చిన్మయి విద్యాలయ స్కూల్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశం సిబిఎస్ఈ కి అనుబంధంగా ఉన్న అన్ని పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు సంబంధించి సమస్యలను పరిష్కరించడానికి పాఠశాల సంబంధిత కమిటి ఏర్పాటు గురించి వివరించారు.అదేవిధంగా ఇంక్లుసివ్ ఎడ్యుకేషన్ ఏ విధంగా నిర్వహించాలి?విద్యార్థులకు అనుగుణంగా ఎలాంటి పద్ధతులను అవలం భించాలో తెలియజేశారు.శిక్షణ అనంతరం ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు తమ అనుభవాలను,నేర్చుకున్న విషయాలను పంచుకున్నారుఆదాని వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ సిరియాల ఈ శిక్షణను జయప్రదంగా నిర్వహించిన చంద్రజ్యోతి కి,రూపరాణి,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులందరికీ ధన్య వాదాలు తెలియజేశారు.

బైక్ బోల్తా పడి వ్యక్తి మృతి

కావలి, ఆగస్టు 23 ప్రభాతవార్త కావలి పట్టణం ఇందిరానగర్‌కు చెందిన అగ్ని శేషయ్య మోటార్‌సైకిల్‌పై వెళ్తుండగా కుక్క వెంబడించడంతో దాన్ని తప్పించే క్రమంలో బైక్ బోల్తా పడడంతో మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు కావలి ఇందిరానగర్‌కు చెందిన అగ్ని శేషయ్య తన తల్లిని చూసేందుకు మంగళవారం రాత్రి కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామానికి మోటార్‌సైకిల్‌పై బయలుదేరాడు. పెద్దపవని రోడ్డులోని పిజి కళాశాల వద్ద కుక్క శేషయ్యను వెంబడించింది. దాన్ని తప్పించబోయి కుక్క టైర్ కిందపడటంతో మోటార్‌బైక్ అదుపుతప్పడంతో అగ్ని శేషయ్యకు బలమైన గాయాలయ్యాయి. ఆయనను వైద్యశాలకు తరలించే లోపలే మృతి చెందాడు. మృతుడు శేషయ్యకు ఆరు నెలల క్రితం వివాహమైంది. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కావలి టు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చంద్రయాన్-3 విజయవంతంతో చలంచర్లలో సంబరాలు

కావలి రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త చంద్రయాన్-3 విజయవంతం కావడంతో కావలి రూరల్ మం డలం చలంచర్ల గ్రామంలో బుధవారం జిల్లా పార్లమెంటు తెలుగుయువత అధ్యక్షులు, చలంచర్ల తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం సునీల్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రం సునీల్ మాట్లాడుతూ కోట్లాది భారతీయుల కల నెరవేరిందన్నారు. వ్యోమనౌక చంద్రుడికి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిందని తెలిపారు. చంద్రయాన్-3 విజయం భారతదేశానికి అరుదైన కీర్తికి రీటమని తెలిపారు. విద్యార్థులు, చిన్నారులు జాతీయ జెండాను చేతపట్టుకొని సంబరాలు చేసుకున్నారు.

కొండబిట్రగుంటకు శుక్రవారం ప్రత్యేక బస్సు

కావలి, ఆగస్టు 23 ప్రభాతవార్త శ్రావణ శుక్రవారం సందర్భంగా కొండబిట్రగుంటకు శుక్రవారం ప్రత్యేక బస్సును ఏర్పాటు చేస్తున్నామని ఎపిఎస్‌ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. బిలకూటక్షేత్రం కొండబిట్రగుంటలో వేంచేసి వున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం జరగనున్న శ్రీ వర మహాలక్ష్మీ వ్రతం, సామూహిక కుంకుమార్చనలలో పాల్గొనే భక్తులు, మహిళల సౌకర్యార్థం ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి అభ్యర్థన మేరకు ఈ సర్వీసు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ బస్సు శుక్రవారం ఉదయం 8.30 గంటలకు కావలి నుండి బిట్రగుంటకు బయలుదేరుతుందని, తిరిగి మధ్యాహ్నం 2 గంటలకు కొండబిట్రగుంటలో బయలుదేరి కావలికి వస్తుందని తెలిపారు. కావున భక్తులు, మహిళలు ఈ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చలో బెజవాడ కార్యక్రమం

కావలి, ఆగస్టు 23 ప్రభాతవార్త మున్సిపల్ పారిశుధ్య కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేడు చలో బెజవాడ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య తెలిపారు. సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక నాయకులు మున్సిపల్ కమిషనర్ కిరణ్‌ను బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. రేపు కార్మికులు పనులు బంద్ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పెంచలయ్య మాట్లాడుతూ పెండింగ్‌లో వున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆప్కాస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కనీన వేతనాలు అమలు చేయాలన్నారు. డైలీ కార్మికులను ఔట్‌సోర్సింగ్‌లో చేర్చాలన్నారు. పలు డిమాండ్లపై చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. సిఐటియు నాయకులు బి.కిష్టయ్య, యూనియన్ నాయకులు తురక శీనయ్య, జలదంకి బాబు, కె.శివకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

కావలిలో చంద్రయాన్-3 విజయవంతంపై సంబరాలు

కావలి, ఆగస్టు 23 ప్రభాతవార్త చంద్ర యాన్-3 విజయవంతంపై కావలి పట్టణం లోని డాక్టర్ గుండె మడుగుల దేవదానం వైద్యశాల వద్ద బుధవారం రాత్రి కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ చంద్రయాన్-3 విజయవంతం కావడంతో ప్రపంచవ్యాప్తంగా భారతదేశం పేరు మారుమోగిందన్నారు. దీన్ని విజయవంతం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. మాజీ కౌన్సిలర్ షేక్ మస్తాన్, యం.మాలకొండారెడ్డి, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పుల్లనీళ్ళపల్లిలో వెంకయ్యస్వామి ఆరాధనోత్సవం

చేజర్ల,ఆగస్ట్23ప్రభాతవార్త: చేజర్ల మండలం పుల్లనీళ్ళపల్లి లో గురువారం భగవాన్ శ్రీవెంకయ్యస్వామి 25వ ఆరాధన మహోత్సం జరుగుతుందని ఆలయ వ్యవస్థాపకులు, ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు బుధవారం తెలిపారు. ఈసందర్భంగా గ్రామంలో వెంకయ్యస్వామి కార్యక్రమాలు ఉదయం నాలుగు గంటలకు స్వామివారికి సుప్రభాతం, ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12-30గంటలకు పూజాప్రసాద వినియోగాలు జరుగుతాయన్నారు. సాయంత్రం 6నుండి 7.30అన్నదానం జరుగుతుందన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రాత్రి 8గంటలకు గ్రామోత్సవం, 9గంటలకు పల్లకి సేవా జరుగుతుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఘనంగా ఇంద్రాక్షి అమ్మవారి తిరునాల

మర్రిపాడు,ఆగస్ట్23ప్రభాతవార్త: మండలంలోని చంచులూరులో వెలసియున్న శ్రీ ఇంద్రాక్షి అమ్మవారి తిరునాల మహోత్సవాలను శుక్రవారం నుండి నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం గణపతి హోమం, స్కందహోమం ఇతర పూజా కార్యక్రమాలతో తిరునాళ్ళను ప్రారంభించనున్నారు. శుక్రవారం వరలక్ష్మీవ్రతం రోజున అమ్మవారికి సకల అభిషేకాలు, పూజా కార్యక్రమాలు , సామూహిక వరలక్ష్మీ వ్రతం, పల్లకీ సేవ, గ్రామోత్సవం, తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించనున్నారు. తిరునాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి గ్రామానికి చెందిన భక్తుల రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

విద్యార్థుల చదువులకు ఆర్థికసాయం అందజేత



నెల్లూరు,ఆగస్టు23 ప్రభాతవార్త-విద్య ఆర్థకపరమైన ఇబ్బందులతో చిక్కుకుని పిల్లల చదువులకి ఫీజులు కూడా కట్టలేక అవస్థలు పడుతున్న ఓ భాదిత కుటుంబానికి అక్షయ ఫౌండేషన్ ఆర్థికసాయాన్ని అందజేసింది. నగరంలోని స్థానిక పెద్దబజారు, జెండా వీధికి చెందిన షేక్.మునీర్ ఆర్థికంగా చిన్నాబిన్నమైయ్యారు. వారి ఇద్దరు పిల్లల స్కూలు ఫీజులకు కూడా కట్టలేని పరిస్థితిలో ఉన్నారన్న సమాచారం అందుకున్న అక్షయ ఫౌండేషన్ అధ్యక్షులు అనుమకొండ నరేంద్రనాద్ బుధవారం విద్యార్థులు చదువుతున్న పెద్దబజారులోని విశ్వోదయ ఇంగ్లీషుమీడియం పాఠశాల కరస్పాండెంట్ వేముల వెంకటాద్రిని కలిసి పరిస్థితిని వివరించారు. అనంతరం ఆ ఇద్దరు చిన్నారుల స్కూతు ఫాజు,పుస్తకాలు, పరీక్షా ఫీజుల నిమిత్తం రూ.28000 ను చెక్కురూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అద్వక్య కార్యదర్శులు అనుమకొండ నరేంద్రనాద్, చెవుల నరేంద్ర బాబులు మాట్లాడుతు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న మునీర్ పిల్లల చదువుల కోసం 2023-24 విద్యాసంవత్సరానికి రూ.28వేల నగదు వితరణ చేయటం జరిగిందన్నారు. తాము అడిగిన వెంటనే విద్యార్థుల ఫీజుల విషయంలో రాయితీ ఇచ్చిన కరస్పాండెంట్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో తమ ఫౌండేషన్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నిరు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.పద్మజ, ఫౌండేషన్ కోశాధికారి వడ్లమూడి సతీష్, సభ్యులు అల్తాఫ్ ఆజాయ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్-3 విజయవంతంపై పలువురు హర్షం

కందుకూరు,ఆగస్టు23,ప్రభాతవార్త చంద్రయాన్-3 చరిత్ర సృష్టించిందని శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.జాబిల్లిపై ఇప్పటివరకు ఏ దేశం దిగని దక్షిణ ధృవంపై విక్రమ్ ల్యాండ్ కావడం హర్షనియమని పేర్కొన్నారు.ఇస్రో శాస్త్రవేత్తలని ఆయన అభినందించారు.టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రయాన్-3 దక్షిణ ధృవంపై ల్యాండ్ కావడం శాస్త్రవేత్తల కృషిమూలంగా జరిగిందని వారిని ఆయన అభినందించారు.చంద్రయాన్ విజయవంతం కావడం పట్ల ఎన్‌ఆర్‌ఐ కంచర్ల సుధాకర్ తోపాటు ఇంటూరి రాజేష్, వివిధ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.ఇస్రో శాస్త్రవేత్తల కృషి ఫలితంగా భారతదేశ ప్రతిష్ట ప్రపంచ దేశాల్లో నిలిచిందని కందుకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలేటి శ్రీధర్‌నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

వివాదాలకు దూరమని చెప్పడం హస్యాస్పదం

నెల్లూరు సిటీ, ఆగష్టు 23,ప్రభాతవార్త నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు రమ్మంటే తాము వివాదాలకు దూరమని చెప్పి తప్పించుకోవడం హస్యాస్పదమని నెల్లూరు సిటీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ తెలిపారు. నెల్లూరు నగరంలోని 9వ డివిజన్ పుల్లమ్మ సత్రం మేయిన్ రోడ్డు, ఎఫ్‌సీఐ కాలనీ, ఎక్స్‌టెన్షన్, షిర్డీ సాయినగర్ తదితర ప్రాంతాల్లో గడపగడపకు మన ప్రభుత్వం 154వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నామన్నారు. తాను చేసిన సవాల్‌కు అనుచరుడితో మాట్లాడిస్తుండటం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి నారాయణపై సెటైర్లు వేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్ అహ్మద్, స్థానిక డివిజన్ ఇన్‌ఛార్జి వంగాల శ్రీనివాసులురెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వంలోనే దళితులకు గౌరవం

తోటపల్లిగూడూరు, ఆగష్టు 23,ప్రభాతవార్త తెలుగు దేశం ప్రభుత్వంలోనే దళితు లకు సరైనా గౌరవం దక్కిం దని దళిత తెలుగుదేశం నేతలు పేర్కొన్నారు. మండలం లోని విలుకానిపల్లి గ్రా మంలో బుధవారం తెలుగుదేశం పార్టీ దళిత నేతలు ఆయా విభాగాల ప్రతినిధులు మీడియా సమావేశం నిర్వహించారు. దళితుల దాడుల విషయంలో తాము ప్రెస్‌మీట్‌లు నిర్వహించగా వైకాపా దళిత నేతలు వ్యక్తిగత విమర్శలకు దిగడం విచారకరమని నేతలు పేర్కొన్నారు. తోటపల్లి పంచాయతీలో తెలుగుదేశం పాలనలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ద్వారా దక్కిలివారిపాలెం, కామాక్షి నగర్ ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు పాపిరెడ్డిపాలెం లింకు రోడ్లు తాగునీటి వసతులు జరిగినట్లు తెలిపారు. ప్రస్తుతం మూడు మాసాలుగా కామాక్షి నగర్‌లో అట్టహాసంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ పనిచేయకపోవడంతో స్థానికులు దూర ప్రాంతాల నుంచి నీళ్ల కోసం పరుగులు తీస్తున్నారు. తాము కేవలం దళితులపై జరుగుతున్న దాడుల్లో భాగంగా చింతోపులో దళిత వ్యక్తిపై జరిగిన దాడిని ప్రస్తావించగా దానికి నేరుగా సమాధానం ఇవ్వలేకపోయారని పేర్కొన్నారు. టీడీపీ పాలనలో జిల్లా మండల స్థాయిలో దళితులకు గౌరవ బాధ్యతలు ఉన్నత పదవులు కల్పించారని అందుకు ఉదాహరణ కొణతం రఘుబాబు అని పేర్కొన్నారు. మండల స్థాయిలో వైకాపా నేతలు ఎవరికి ఏ పదువులు ఇచ్చారో చెప్పగలరా అని ప్రశ్నించారు. మల్లిఖార్జునపురంలో భూమిని కొనుగోలు చేసి 250మందికి ఇంటి స్థలాలు కేటాయించారని ఇది స్వాగతించదగ్గ విషయమని ఎంపీటీసీ బల్లి చంద్రశేఖరును అభినందిస్తున్నామని అదే విధంగా నరుకూరులో ఎందుకు చేయలేదని వారు గుర్తు చేశారు. 1994 నుంచి 2004 వరకు నరుకూరు కేంద్రంగా 250 కోట్లు అభివృద్ధి జరిగినట్లు వారు పేర్కొన్నారు. హరిజనవాడలో మొట్టమొదట 94లో నాణ్యత ప్రమాణాలతో హరిజన వాడలో సిమెంటు రోడ్డు వేసిన ఘన చంద్రమోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రస్తుతం వేసిన రోడ్డు నాణ్యతను ఒక్కసారి పరిశీలిస్తే బాగుంటుందని సూచించారు. అదే విధంగా నరుకూరులో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం, చెరువు కట్ట రహదారి పటిష్టం చేసినట్లు తెలిపారు. 1999లో నరుకూరులో తాగునీటికి ఇబ్బందిగా ఉన్న సమయంలో మూడు నెలల పాటు వాటర్ ట్యాంకు ద్వారా నీటి సరఫరా కల్పించి డీప్ బోర్ ఏర్పాటు చేసిన మాజీ మంత్రి సోమిరెడ్డి కృషి కారణమన్నారు. వీలుకానిపల్లిలో పైలెట్ ప్రాజెక్టు కింద తొలిసారి వాటర్ ట్యాంక్ నిర్మించడం జరిగిందని, నరుకూరు యుపీ పాఠశాలలో అదనపు గదులు నిర్మించి విద్యార్థులకు ప్రయోజనం కలిగించినట్లు తెలిపారు. దళితుల సమస్యలపై పార్టీలకు అతీతంగా కలిసి పనిచేస్తామని వ్యక్తిగత విమర్శలు అవసరం లేదని ఇంతటితో వాదోపవాదాలకు స్వస్తి పలుకుదామని నేతలు సూచించారు. ఈ సమావేశంలో తోటపల్లిగూడూరు మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దారా వెంకటేశ్వర్లు, సర్వేపల్లి నియోజకవర్గ ఎస్సీసెల్ అధికార ప్రతినిధి ఊటుకూరు అవినాష్, నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు ఇంగిలాల వెంకట చైతన్య, టీడీపీ పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి కొణతం రఘుబాబు, దళిత నాయకులు సొర కత్తి శ్రీనివాసులు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో వెయ్యికోట్లు ఇరిగేషన్ పనులలో దోపిడి

మనుబోలు,ఆగస్ట్23,ప్రభాతవార్త:జిల్లాలో ఇరిగేషన్ పనులలో వెయ్యికోట్లు అవినీతి జరిగిందని రాష్ట్ర మాజీ వ్యవసాయమంత్రి తెలుగుదేశంపార్టీ ప్యాలట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించాడు.మండలంలోని పిడూరుపాళెం గ్రామంలో బుదవారం సాయంత్రం రచ్చబండకార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ముఖ్యంగ ఇరిగేషన్ పనులతోపాటు ఉపాదిహామి పనులలో బారీఎత్తున అవినీతి జరిగిందని సోమిరెడ్డి తెలిపారు.ఇందుకు ఉదాహరణగ పొదలకూరు మండలం ఇరువూరు గ్రామంలో 54లక్షల రూపాయలు పనులు చేయకుండానె దోపిడీకి పాల్పడ్డారని ఈవిషయం సమాచారహక్కు చట్టంద్వారా తెలుసుకున్నామని చెప్పారు.సోమశిల జలాశయంలో 25టి.ఎం.సిల నీటితో 2.50లక్షల ఎకరాలకు నీరు పారించుకోవచ్చని అలాంటిది 25టి.ఎ.సిలనీరు ఏమైనాయని ప్రశ్నించారు సోమశిల జలాశయం ఏర్పడిన తర్వాత ఇంత కుంభకోణం జరగలేదని దీనికి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సమాదానం చెప్పాలన్నారు.ఇన్‌చార్జ్‌గవున్న కడప జిల్లామదనపల్లికి వెళ్ళి కాకాణి తమనాయకుడు మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడ్ని కరువ,చంద్రబాబునాయుడు కవలపిల్లలని మాట్లాడాడని మీముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రెండేళ్ళపాటు కరోన వచ్చిందని కరోన,జగన్ కవలపిల్లలా అంటు ఎద్దేవచేశారు.తాను వ్యవసాయమంత్రిగ వున్నపుడు 11.5శాతం వ్యవసాయంలో వృద్ధిరేటు వుందని ఇపుడు వ్యవసాయమంత్రి కాకాణి హయాంలో 6.3వృద్ధిరేటు వుండడమేమిటని హేళనచేశాడు.సర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రి కనుపూరు కాలువ చెరువుమట్టి అమ్మకాలు ముత్తుకూరులో బూడిద,వందలకోట్లు అవినీతికి పాల్పడుతున్నాడని ఆరోపించారు.ఈకార్యక్రమంలో మాజి మంత్రినేరుగ పార్టీలో చేరే నాయకుల ఇళ్ళకువెళ్ళి కండువాలు కప్పి తెలుగుదేశంపార్టీలోకి ఆహ్వానించారు.వీరిలో నువ్వూరు సుధాకర్‌రెడ్డి,గూడూరు వెంకటేశ్వర్లు,గూడూరు ఏడుకొండలులకు కండువాలువేసి పార్టీలోకి ఆహ్వానించారు.పిడూరుపాళెంలో సోమిరెడ్డి రచ్చబండ ప్రదర్శన కార్యక్రమం జరిగింది.పలుచోట్ల ఆయనకు శాలువాలు,పూలమాలలు వేయడం కనిపించింది.సూరిశెట్టి సుమన్,నాగేశ్వరరావు నివాసంలో పార్టీ నాయకులతో సోమిరెడ్డి సమావేశ మయ్యారు.పార్టీ అధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి ఆధ్వ ర్యంలో తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు చక్రం ఉష(శ్రీకాళహస్తి),పొదలకూరు మండల అధ్యక్షురాలు సుగుణమ్మ,ప్రవీణ,ఎం.శ్రీనివాసులు,పచ్చిపాల రామిరెడ్డివేరెడ్డి పద్మనాభరెడ్డి,కోదండ రామిరెడ్డి,వద్దినేని మస్తాన్‌నాయుడు,పూండ్ల రామ్మోహన్‌రెడ్డి,కరియావులు మధునాయుడు,మురళీ నాయుడు, నూనె లక్ష్మయ్య,చదలవాడ కృష్ణంనాయుడు,సర్పంచ్ సునీల్,యాళ్ళ యానాదినాయుడు, పాల్గొన్నారు.

ఘనంగా ప్రకాశం పంతులు జయంతి వేడుకలు

కందుకూరు,ఆగస్టు23,ప్రభాతవార్తఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా టంగుటూరు,ప్రకాశం పంతులు రోడ్డు(కోవూరు రోడ్డు) లో గల శ్రీ టంగుటూరి ప్రకాశం పంతు విగ్రహానికి ఉదయం ఆంధ్రకేసరి సేవాసమితి వారు ఘనంగా పూలమాలలతో నివాళులఅ ర్పించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రకేసరి సేవాసమితి అధ్య

మినగల్లు ఇసురీచ్ వద్ద జనసేన నేతల ఆందోళన

ఇసుక రీచ్ గురించి ప్రశ్నిస్తే కేసులు పెడతారా

బుచ్చి ఆగష్టు 23 ప్రభాతవార్త ; బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని మినగల్లు ఇసుక రీచ్ వద్ద జనసేన జిల్లా నాయకులు గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రవ్యాప్తంగా 110 ఇసుకరీచ్‌లు నిలిపివేయమని సుప్రీం కోర్టు ఆదేశాలు జారిచేస్తే మినగల్లు ఇసుకరీచ్ మాత్రం ఎన్ఎస్‌పురం డంపింగ్‌యార్డు ఇసుక బిల్లులతో ఇసుక తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. సెబ్ అధికారులను ఈ విషయమై ప్రశిస్తే ఇది మాస్దాయి కాదు పై అధికారులకు తెలియజేస్తామని చెప్పడం జరిగిందని ఆయన విలేఖర్లకు తెలియజేశారు.అధికారులు సుప్రీం కోర్టు ఆదేశాలు లెక్క చేయకుండా పెత్తం దారులకు మద్దతు ఇస్తుందని ఆయన ఆరోపించారు.ఈ విషయమై ప్రశ్నిస్తే ప్రశ్నించిన వారిపైన కేసులు పెడతామని బెదిరింపులు ఏమిటని ఆయన ప్రశ్నించారు.ఇది ప్రజాస్వామ్య,,,, లేక నియంతృత్వమా అని ప్రశ్నించారు. సరైన పత్రాలు చూపకుంటే కదిలేదు లేదు అని జనసైనికులు భీష్మించడంతో బుచ్చిరెడ్డిపాళెం ఎస్ఐ సంఘటనా స్థలనాకి చేరుకొని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు వస్తే ఇసుక రీచ్ ఆపుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ల అక్రమ ఇసుక రవాణా నిలిపివేస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్రకేసరి టంగుటూరి జయంతి

బుచ్చి ఆగష్టు 23 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీ గోపాలకృష్ణయ్య స్కూల్‌లో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు ప్రకాశం పంతులు అత్యంత బీదరికంలో పుట్టినా గొప్ప చదువులు చదివి భారష్టరై పేదరికం చదువుకు అడ్డురాదని చెప్పిన మహానీయుడు అని ప్రశంసించారు. ఆంధ్రకేసరి బ్రిటిష్ తుపాకులకు గుండె చూపిన ధైర్యవంతుడని ఆయన ప్రశంసించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు మృతి చెందినప్పుడు పెద్ద ఊరేగి ంపు ఏర్పాటు చేసిన త్యాగధనుడు ఆంధ్రకేసరి అని ఆయన ప్రసంసించారు.నేటి తరానికి ఆయన స్ఫూర్తి కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

బిట్రగుంట, ఆగస్టు 23 ప్రభాతవార్త : బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీలోని టెంకాయచెట్లపాళెం గ్రామంలో బుధవారం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుభాషిణి, సచివాలయ, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ యూత్ కేర్ టేకర్‌గా పోకల రఘువర్మ



కావలి, ఆగస్టు 23 ప్రభాతవార్త: కావలి నియోజకవర్గ జనసేన పార్టీ యూత్ కేర్‌టేకర్‌గా పోకల రఘువర్మని నియమించారు.జనసేన పార్టీలో మొదటి నుండి చిత్తశుద్ధితో పనిచేస్తూ పవన్‌కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటూ పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తున్న పోకల రఘువర్మ(చంటి)ని జనసేన పార్టీ యూత్ కేర్ టేకర్‌గా నియమించారు. జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ చేతుల మీదుగా బుధవారం ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ జనసేన పార్టీలో ఎక్కువుగా యువత వుంటారన్నారు. అటువంటి భావిభారతపౌరులకు సరైన దిశానిర్దేశం చేయగలిగిన నాయకుడు పవన్‌కళ్యాణ్ అని తెలిపారు. యువతను పార్టీ పరంగా చైతన్యపరిచి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు అనుగుణంగా యూత్ కేర్‌టేకర్‌గా బాధ్యతలు తీసుకున్న పోకల రఘువర్మకు శుభాకాంక్షలు తెలిపారు. పోకల రఘువర్మ మాట్లాడుతూ నాపై నమ్మకం వుంచి ఇంత పెద్ద బాధ్యతలు కట్టబెట్టిన అళహరి సుధాకర్‌కు, జనపార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి, నాగార్జున, ఆలా శ్రీనాథ్,ప్రవీణ్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రకాల దోపిడీల్ని నిరోధించడానికి హెల్ప్‌లైన్లు వినియోగించుకోవాలి

కావలి రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త: మహిళలు, పిల్లలు అన్ని రకాల దోపిడీలను నిరోధించడానికి హెల్ప్‌లైన్లు గురించి తెలుసుకోవాలని ప్రియదర్శిని మహిళా మండలి నిర్వాహకురాలు షేక్ ఖాదర్‌బి తెలిపారు. కావలి కోఆపరేటివ్ కాలనీలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రియదర్శిని మహిళా మండలి ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై అవగాహన, హ్యూమన్ చైన్ యాక్టివిటీ గురించి విద్యార్థులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాదర్‌బి మాట్లాడారు. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ 2022 ప్రకారం సెక్స్, శ్రమ, అవయవాలు, బలవంతపు వివాహాలు, గృహ దాస్యం కోసం దోపిడీతో సహా ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 150 మందిలో ఒకరు ఆధునిత బానిసత్వంతో చిక్కుకున్నారని తెలిపారు. క్రైమ్ ఇన్ ఇండియా ప్రకారం 2021లో ప్రతి రోజు 8 మంది పిల్లలు భారతదేశంలో అక్రమ రవాణాకు గురవుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2023 ఫిబ్రవరి నాటికి రాష్ట్రం అంతటా 17 జిల్లాలో పోలీస్ కమీషనర్లు, పోలీస్ సూపరింటెండెంట్‌లు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ల అధిపతుల పర్యవేక్షణలో 285 మంది పిల్లలను బాలకార్మికుల నుండి రక్షించినట్లు సిఐడి పోలీస్ సూపరింటెండెంట్ కె.జి.వి.సరిత తెలియజేయడం జరిగిందన్నారు. ఆధునిక బానిసత్వ వ్యతిరేక పోరాటంలో ఎ21 అనే అంతర్జాతీయ ఎన్‌జివోచే ఈ కార్యక్రమాలు అంతర్జాతీయంగా 50 దేశాలలో 500 ప్రదేశాలలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, సంయుక్త సేవా సంస్థ అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, ఎంపిజె రఫి అహ్మద్, జాగో సంస్థ జమీర్, ప్రోగ్రాం ఆఫీసర్ పి.వి.సాయితేజ, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.తిరుపాలు, ఆపద్బాందవ సేవా సంస్థ డి.మధుసూదనరావు, అపర ఘంటశాల ఎస్.రామచంద్రరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజన యువకుడి అంత్యక్రియలకు రూ.5 వేలు అందజేసిన సంయుక్త సేవా సంస్థ

కావలి రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త: కావలి పట్టణ సమీపంలోని కొనదిన్నె గిరిజన కాలనీలో నివాసం వుంటున్న మానికల అజయ్(23) లివర్ వ్యాధితో బాధపడుతూ మంగళవారం అకాల మరణం చెందాడు. అతని అంత్యక్రియలకు 5 వేల రూపాయలను సంయుక్త సేవా సంస్థ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, యం.అజిత్‌బాబులు మాట్లాడారు. లివర్ వ్యాధితో కొంతకాలంగా బాధపడుతున్న మానికల అజయ్ మృతి చెందడంతో స్థానికులు సంయుక్త సేవా సంస్థను సహాయం చేయమని కోరారన్నారు. వెంటనే స్పందించి మా సంస్థ సభ్యులు శాంతివర్ధన్, కె.శ్రీనివాసరావు, అంజాద్‌ఆలీ, షేక్ మంజూన్‌బి, కవిత, సాయి సౌమ్యరెడ్డి, మానస,లిఖితల దాతృత్వంతో 5 వేల రూపాయలు అందజేసి మానవత్వాన్ని చాటుకోవడం జరిగిందన్నారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మృతుడి అజయ్‌కి తల్లిదండ్రులు లేకపోవడం బాధాకరమని తెలిపారు. అవివాహితుడైన అజయ్ చిన్న వయసులో లివర్ వ్యాధితో చనిపోవడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుని కోరుకుంటున్నామని తెలిపారు. 5 వేల రూపాయల నగదును మృతుడి అన్నకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్ 3 సాఫ్ట్ ల్యాండింగ్‌ను వీక్షించిన జనం

జలదంకి,ఆగస్ట్23,ప్రభాతవార్త ః భారతదేశం గర్వించదగ్గ ఇస్రోప్రయోగ చంద్రయాన్ 3 సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియను బుధవారం జలదంకి మండల ప్రజలు ప్రసార మాద్యమాల ద్వార వీక్షించారు.పలు గ్రామాలలో టి.విల ముందు అతుక్కుపోయి ఉద్విగ్నక్షణాలమద్య ఆవిజయ పరంపరను తిలకించారు.శాస్త్రవేత్తలు విజయ సంకేతాలతో హర్షద్వానాలకు ఉపక్రమించగానే టి.విల ముందు వున్నవారుకూడా ఎగరి గంతులేశారు.జయహోభారత్ అంటు నినాదాలు చేశారు.పాఠశాలల్లో స్క్రీన్‌లను ఏర్పాటుచేసి ఈప్రక్రియను విద్యార్థినీ,విద్యార్థులకు తిలకింపజేస్తారన్న ప్రచారం జరగడంతో ఆయా గ్రామాల ప్రజలు స్కూళ్ళకు వెళ్ళి అందరి సమక్షంలో చూద్దామనుకున్నారు కాని పాఠశాలలలో ఆఅవకాశం లేదని తెలియడంతో తమ,తమ నివాసాలలోనే ప్రసారాన్ని చూశారు.మొత్తంమీద సాఫ్ట్ లాడింగ్ గూర్చి ఉదయంనుంచే చర్చించుకుంటు నిర్ధారించిన కాలమానంవరకు వేచి టి.విలముందు అతుక్కుపోవడం కనిపించింది.విజయవంతం కాగానే సంబరాలు జరుపుకోవడం విశేషం.

బైక్ బోల్తాపడి పంచాయతి కార్యదర్శికి గాయాలు

జలదంకి,ఆగస్ట్23,ప్రభాతవార్త ః జలదంకి మండలం కమ్మవారిపాళెం పంచాయతీ కార్యాదర్శి సురేష్‌కు గాయాలైనాయి.తన స్వగ్రామమైన కలిగిరి మండలం సిద్దన కొం దూరు నుంచి విదులకు వెళ్తూ బుదవారం జలదంకి మండలం హనుమకొండపాళెం సమీపాన కె.యు రోడ్‌పై బైక్ స్కిడ్ అవడ ంతో కిందపడిపోయాడు.దీంతో ఆయనకు గాయాలైనాయి.గమనించిన కొందరు ప్రయా ణీకులు పరుగునవచి ఆయనను పరామ ర్శించి ఎం.పి.డి.ఒ శ్రీధర్‌కు ఫోన్ ద్వార సమాచారమందించారు.వెంటనే ఆయన సంగటనా స్తలానికి చేరుకొని కార్యదర్శిని చికిత్స నిమిత్తం కావలిలోని ఓప్రవేటు వైద్యశాలకు తరలించారు.ఈవిషయం దావనంలా వ్యాపించడంతో పలువురు కార్యదర్శులు ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు.

నూతన ఎం.పి.డి.ఒగా శ్రీదేవి

వరికుంటపాడు,ఆగస్ట్23,ప్రభాతవార్తఃవరికుంటపాడు నూతన ఎం.పి. డి.ఒ గ చేవూరి శ్రీదేవి బుదవారం స్తానిక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఈమె బోగోలు మండలం ఎం.పి.డి.ఒ కార్యాల యంలో ఇ.ఒ.పి.ఆర్.డిగ బాధ్యతలు నిర్వహిస్తు ఇన్‌చార్జ్ ఎం.పి.డి.ఒగ వరికుంటపాడు మండలానకి బదిలీపై వచ్చారు ఇక్కడ ఎం.పి.డి.ఒగ విధులు నిర్వహిస్తున్న విజయభాస్కర్‌రావు తన పూర్వస్తానమైన మర్రిపాడు మండల పరిషత్ కార్యాలయ ఎ.ఒగ తిరిగి వెళ్ళారు.

కొత్తమీటర్లను ఏర్పాటుచేసుకోండి

వరికుంటపాడు,ఆగస్ట్23,ప్రభాతవార్తఃపాత మీటర్ల స్తానే తప్పనిసరిగ కొత్త విద్యుత్ మీటర్లను ఏర్పాటుచేసుకోవాలని వరికుంటపాడు విద్యుత్‌శాఖ ఎ.ఇ కద్దూష్‌బాష అన్నారు.బుదవారం స్తానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతు ఈనెలాఖరు నాటికి విద్యుత్ వినియోగదారులు పాతమీటర్ల స్తానంలో నూతన మీటర్లు ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తున్నామని ఈఏడాది జూన్‌నుండి ఈప్రక్రియను ప్రారంబించడం జరిగిందని గతంలో స్కానింగ్ కాని పాతమీటర్లు 2000వేల వరకు వుండగ ప్రస్తుతం 24మీటర్లు మాత్రమే కొత్తవి బిగించాల్సి వుందన్నారు.ఈ24మీటర్లకు సంబందించినవారు ఇంటికి తాళాలు వేసివుండి అందుబాటులో లేరని వారికి బిల్‌స్టాప్ చేయడమైనదన్నారు.కావున వెంటనే రీప్లేస్‌మెంట్ ధరఖాస్తులు వినియోగదారులు చేసుకోవాలని సూసించారు.కొత్తమీటర్లు ఏర్పాటుచేసుకునేందుకు తమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

టంగుటూరికి ఘన నివాళులు

కోవూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త : ఆంధ్రకేసరి , మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తహసీల్దార్ పద్మజ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అటువంటి మహనీయుని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, ఆర్ఐ రమణయ్య, సీనియర్ అసిస్టెంట్స్, గ్రామ రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా ఆంధ్రకేసరి జయంతి వేడుకలు

వింజమూరు,ఆగస్ట్23ప్రభాతవార్త: ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 150వ జయంతి వేడుకలను వింజమూరులోతహసిల్దార్ , మండల పరిషత్ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ రాజేష్‌బాబులు టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాశం పంతులు భారతీయ న్యాయనిపుణుడుగా, రాజకీయ నాయకుడిగా, సంఘ సంస్కర్తగా మద్రాస్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన వలసవాద వ్యతిరేక జాతీయవాదిగా పేరుపొందారన్నారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను విభజించిన తర్వాత మొదటి ముఖ్యమంత్రి అయ్యాడు. ఆంధ్రకేసరిగా , ఆంధ్ర సింహం గా ఆయన ప్రసిద్ధి చెందాడన్నారు. తెల్లదొరలను దేశం నుండి తరిమికొట్టేందుకు ప్రాణాలకు తెగించి పోరాడిన భరతమాత ముద్ద బిడ్డ అన్నారు. ఆయన జయంతి వేడుకలను జరుపుకోవడం హర్షదాయమన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నల్లగొండ్ల సృజన, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, తహసిల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తాం

కోవూరు , ఆగస్టు23 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వివిధ పథకాలకు ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీలకు చెందిన అనేక మంది నాయకులు, సర్పంచ్‌లు, నాయకులు వైసీపీలో చేరుతున్నారని, అటువంటి వారికి సముచిత స్థానం కల్పిస్తామని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం పాటూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వార్డు సభ్యులు పోట్ల ప్రసాద్, పోట్ల రాధమ్మ, రామిశెట్టి రాజేశ్వరి, రామిశెట్టి శేషయ్యలు తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి సమక్షంలో వైసీపీలో బుధవారం చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుసాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి, సచివాలయాల కన్వీనర్ ప్రసాద్, మండల ప్రచార విబాగం అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, మండల బీసీసెల్ అధ్యక్షుడు మల్లికార్జున, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, వైసీపీ నాయకులు ఆదిపరెడ్డి, బెల్లంకొండ విజయ్, మధురెడ్డి, శ్రీధర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ప్రకాశం పంతులుకు ఘన నివాళులు

కోవూరు , ఆగస్టు23 ప్రభాతవార్త : కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని ఆ యన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రజా నాయకుడిగా ఆ మహనీయుని జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఆయన చూపిన తెగువ, ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుసాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ సుధాకర్, కేవీఐబీ డిప్యూటీ డైరెక్టర్ సురేష్, ఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు, డీఎసీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీధర్, లైవ్‌లీహుడ్ డీపీఎం భానుప్రసాద్, ఎంపీడీవో శ్రీహరి, తదితరులు ఉన్నారు.

నూతన వదువుకు ఆర్థిక సహాయం

ఉదయగిరి ఆగష్టు 23 ప్రభాతవార్త: ఉదయగిరి మండలంలోని క్రిష్టయన్‌పాళెంకి చెందిన నూతన వదువుకు ఎంపిపి మూలే పద్మజా వినయ్‌రెడ్డి బుధవారం నాడు పదివేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. వదువుకు తల్లిదండ్రులు లేకపోయిన సమీప బందువుల సహకారంతో వివాహం జరుగుతున్నట్లు ఉదయగిరి బిట్-2 ఎంపిటిసి గుల్లపల్లి తిరుపతయ్య ఎంపిపి దృష్టికి తీసుకొని వెళ్లారని తెలిపారు.అందుకు స్పందించిన ఆమె తన సహచరుల ద్వారా కొంత ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు.అందుకు ఆమె బందువులు ఎంపిపి పద్మజా వినయ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

.

డ్రైనేజీ కాలువ పూడిక తీయించాలి

వింజమూరు, ఆగస్ట్ 23 ప్రభాతవార్త : లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మాణాలు చేపట్టిన డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు పోకుండా అడ్డుగా వేసిని మట్టి దిబ్బను తొలగించి కాలువ పూడిక తీయించాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. మండలంలోని శంఖవరం పంచాయతీలో డ్రైనేజీ నీరు పోకుండా మట్టి అడ్డువేయడంతో ఈ విషయాన్ని సర్పంచ్‌కు, కార్యదర్శికి తెలిపినా వారు ఏమాత్రం స్పదించలేదని గ్రామస్తులు తెలిపారు. కాలువలోని మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో దుర్వాసన వెదజల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దోమలు స్వేరవిహారం చేస్తున్నాయని దాంతో వ్యాధులు ప్రబలుతాయోమోనని వారు భయాందోళనలకు గురవుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి కాలువలను శుభ్రం చేయించాలని వారు కోరారు.

బైక్ మెకానిక్‌పై కానిస్టేబుల్ దాడి చేశాడని ఫిర్యాదు

వింజమూరు,ఆగస్ట్23ప్రభాతవార్త: వింజమూరులోని హెచ్‌డిఎఫ్‌ఎస్ బ్యాంక్ ఎదురుగా బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్న షేక్ రసూల్‌ఆయన సోదరుడు నాయబ్‌రసూల్‌పై దుత్తలూరుకు చెందిన కానిస్టేబుల్ రఫి దాడి చేశాడని బైక్‌మెకానిక్ రసూల్ ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ కోటిరెడ్డి తెలిపిన వివరాల మేరకు బుధవారం రసూల్ తన షాపు వద్ద ఉండి పనిచేసుకుంటుండగా దుత్తలూరు లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రఫి రసూల్ షాపు వద్దకు వచ్చి నానా దుర్భాషలాడుతుండగా షాపు వద్దకు వచ్చి ఎవరిని తిడుతున్నారని ప్రశ్నించగా వారిద్దరి మధ్య వాదోపవాదాలు జరిగి రఫి అదే షాపులోని ఇనుపరాడ్‌ను తీసుకొని రసూల్‌పై దాడి చేయగా రసూల్‌కు తీవ్ర రక్తగాయాలైనాయని వెంటనే చికిత్సకై ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కోటిరెడ్డి తెలిపారు.

కోత్తగుంట స్మశానికి మోక్షం ఎప్పుడు

వెంకటాచలం ఆగస్టు 23 ప్రభాదవార్త: సర్వేపల్లి గ్రామంలో ఉన్న ఐదు కులాలకు సంబదించిన కొత్త గుంట స్మశానికి మోక్షం ఎప్పుడు వస్తుందని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన నాయుడు బోబ్బపల్లి సురేష్‌నాయుడు పేర్కొన్నారు.వర్షాలాం సమీపిస్తున్న స్మశానికి వెల్లాలంటే ఇబ్బందిగా ఉంటుందని ఎన్ని సార్లు అదికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు.గ్రావెల్ తరలించి స్మశానికి ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు.

రైతులు తప్పనిసరిగా ఈక్రాప్ చేయించుకోవాలి

సంగం ఆగష్టు 23 ప్రభాతవార్త మండలకేంద్రమైన సంగంలోని వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని జిల్లా వ్యవసాయాధికారి సుదాకర్‌రాజు ఆఖస్మికంగా తనీఖి చేశారు. ఈ సందర ్భంగా ఆయన పిఎం కిసాన్,ఈక్రాప్ బుకింగ్ వివరాలు గురించి వ్యవసాయశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. రైతులు తప్పనిసరగిగా ఈక్రాప్ బుకింగ్ చేసుకోవాలని అన్నారు. పీఎం కిసాన్ కొరకు రైతులు తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలని అన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి శ్రీహరి ,వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

నాగులవరంలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

బిట్రగుంట, ఆగస్టు 23 ప్రభాతవార్త బోగోలు మండలం నాగులవరం గ్రామంలో బుధవారం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ దాడులను నిర్వహించింది. అక్రమంగా డీజల్ రవాణా చేస్తున్న టాంక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో 3 వేల లీటర్ల టాంక్‌ను, మరోచోట వెయ్యి లీటర్ల డీజల్‌ని స్వాధీనపర్చు కున్నట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ మాణిక్యరావు తెలిపారు. ఈ దాడులలో ఎన్స్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి చెందిన తహశీల్దార్ కృష్ణప్రసాద్, కావలి సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ వెంకట్రామిరెడ్డిలు పాల్గొన్నారు. పట్టుకున్న వాహనాన్ని, మొత్తం 4 వేల లీటర్ల డీజల్‌ని బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో అప్పజెప్పి కేసు నమోదు చేశారు.

డాక్టర్ నాయుడుని కలిసిన రాష్ట్ర డిప్యూటీ చైర్మన్ మాధురి

కావలి రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త జాతీయ విని యోగదారుల హక్కుల కమీషన్ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చైర్మన్ వినుకొండ మాధురి బుధవారం కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రజా వైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన యోగక్షేమాలు ఆమె అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులు పడుతున్న పలు సమస్యలు గురించి చర్చించుకున్నారు. డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు పేదలకు అందిస్తున్న పలు సేవలు గురించి తెలుసుకొని సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం డాక్టర్ నాయుడుని మాధురి దుశ్శాలువాతో సత్కరించారు. మాధురిని డాక్టర్ ప్రభాకర్ నాయుడు సత్కరించారు.

గొలగమూడిలో సోమిరెడ్డి ప్రత్యేక పూజలు

వెంకటాచలం ఆగస్టు 23 ప్రభాతవార్త ఆరాధన ఉత్సవాల్లో భాగంగా బుదవారం మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గోలగమూడి భగవాన్ వెంకయ్య స్వామిని దర్శించుకున్నారు.గొలగమూడి అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వివో బాలసుబ్రహ్మణ్యం సోమిరెడ్డి శాలువతో సన్మానించి తీర్ద ప్రసాదాలు అందజేశారు.అనంతరం సోమిరెడ్డి రాష్ట్ర ప్రజలు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భగవాన్ వెంకయ్య స్వామి ఆశీస్సులు ప్రజలందరికి కలుగాలని వెంకయ్య స్వామిని వేడుకున్నట్లు సోమిరెడ్డి తెలిపారు.అయన వెంట రాపూరు రాదాకృష్ణ నాయడు,మావిళ్ళపల్లి శ్రీనివాసులు నాయడు,పాకల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరికి ఘననివాళి

నెల్లూరు క్రైమ్, ఆగష్టు 23,ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ ప్రథమ ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 152వ జయంతిని వేడుకలను స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వ హిం చారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు త్యాగనిరతిని, దేశభక్తిని, నిరాడంబరతను, ప్రజా సంక్షేమ దృష్టిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధుడు దేశభక్తుడు, మేధావి, ప్రజా సేవకుడు, ధీరుడు, కార్యదక్షుడు, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 1872 ఆగష్టు 23న ఇప్పటి ప్రకాశం జిల్లా వినోదరాయునిపాలెం గ్రామంలో జన్మించారని చెప్పారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణయాత్మక పాత్ర పోషించారు. ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన ధీరోదాత్తుడు, మద్రాసులో సైమన్ కమీషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకీకి ఎదురుగా వెళ్లి తన గుండెను చూపించిన ధీరుడు, తద్వారా ఆంధ్రకేసరి అని పేరు పొందారని చెప్పారు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి, తెలుగువారు గర్వించదగిన మహనీయులు ప్రకాశం పంతులు నిజాయితీకి మారుపేరైన ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి

నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 23,ప్రభాతవార్త వర్షాకాలపు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నగర వ్యాప్తంగా డ్రైను కాలువల్లో పూడిక తీత పనులు, మురుగు పారుదలకు చర్యలు, దోమల వ్యాప్తి నిర్మూలన వంటి వివిధ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ అధికారులకు సూచించారు. పారిశుధ్యనిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా ఆదిత్య నగర్, రాంజీ నగర్, జగదీష్ నగర్, వేపదొరువు, పద్మావతి నగర్, ఎస్‌వీజీఎస్ కళాశాల తదితర ప్రాంతాల్లో బుధవారం ఉదయం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికంగా జరుగుతున్న పారిశుధ్య పనులను కమీషనర్ పర్యవేక్షించి అధికారులు, సిబ్బందికి వివిధసూచనలు జారీ చేశారు. డ్రైను కాలువల పూడిక తీత సిల్టును ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, దోమల వ్యాప్తి లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను కమీషనర్ ఆదేశించారు. స్థానికంగా ఉన్న దుకాణాల నిర్వహకులతో మాట్లాడుతూ వ్యర్థాలను డ్రైను కాలువల్లో వేయరాదని, ప్రతి దుకాణం బయట తడి, పొడి చెత్త సేకరణకు విధిగా డస్ట్‌బిన్‌లను ప్రజలకు కనిపించేలా షాపుల ప్రాంగణాల్లో ఉంచి, ఖాతాదారులు తప్పనిసరిగా వినియోగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. షాపుల పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే షాపు నిర్వాహకునికి జరిమాన విధిస్తామని కమీషనర్ హెచ్చరించారు. భవన నిర్మాణ మేటీరియల్ వీధుల్లో నిల్వ చేయకుండా పర్యవేక్షించాలని, రోడ్లను ఆక్రమించిన వారికి నోటీసులు జారీ చేసి అపరాధ రుసుము వసూళ్లు చేయాలని సచివాలయ కార్యదర్శులను కమీషనర్ ఆదేశించారు. నగర పాలక సంస్థ ఆరోగ్యశాఖాధికారి, శానిటరీ సూపర్‌వైజర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాలలో ఆంధ్రకేసరి జయంతి

ఉదయగిరి ఆగష్టు 23 ప్రభాతవార నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి లోని శ్రీమేకపాటి గౌతంరెడ్డి వ్యవ సాయ కళాశాలలో ఆంధ్రకేసరి టం గుటూరు ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చా రు.ఈకార్యక్రమంలో కళాశాల అసోసి యేట్ డీన్ డాక్టర్ కరుణాసాగర్ మాటా ్లడుతు ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులు జీవితం ఈ తరం యువతకు ఆదర్శం కావాలని విద్యార్దిని విద్యార్దులకు పిలుపునిచ్చారు. కళాశాల విద్యార్ది కార్యకలాపాల అధికారి డాక్టర్ గోపికృష్ణా మాట్లాడుతు ప్రకాశం పంతులు మన ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో చాలా అభివృద్ధిపనులు చేసి ఆంధ్రరాష్ట్ర ఉన్నతికి అలుపెరగని కృషిచేశారని తెలిపారు .ఈకార్యక్రమానికి కళాశాల అన్ని విభాగాదిపతులు మరియు అద్యాపకులు,అదా ్యపకేతర సిబ్బంది విద్యార్దిని విద్యార్దులు పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

కోవూరు , ఆగస్టు23 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని బయటకు తీసి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు పరిశ్రమల శాఖ , ప్రధానమంత్రి ఉపాధి పథకం, తదతర పథకాల ద్వారా అనేక శిక్షణా కార్యక్రమాలను వారి కోసం ప్రవేశపెట్టడం జరిగిందని పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ సుధాకర్ అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం పీఎంఈజీపీ, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఖాదీ బోరునడ సంయుక్త ఆధ్వర్యంలో కోవూరు నియోజకవరనగ పరిధిలోని ఐదు మండాలాలకు సంబంధించిన పొదుపు గ్రూపు మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో 330 మందిని ఎంపిక చేసి వారికి ఈ పథకాలపై అవగాహన కల్పించి ఆర్థికంగా నిలబడేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం పరిశ్రమల శాఖకు వస్తున్న దరఖాస్తులన్నీ ఎక్కువ శాతం టైలరింగ్‌కు సంబంధించినవే అన్నారు. ఆ తర్వాత డెయిరీ పరిశ్రమ, ఊరగాయలకు సంబంధించిన దరఖాస్తులు వస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చొరవ తీసుకుని 2025 నాటికి మహిళలు పారిశ్రామిక వేత్తలుగా మారేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. కేవీపీఐపీ డిప్యూటీ డైరెక్టర్ సురేష్ మాట్లాడుతూ ఏమైనా పరిశ్రమలు పెట్టాలంటే మహిళలు ముందుగా ఆ ప్రాజెక్టుకు సంబంధించిన రిపోర్టు తప్పనిసరి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న ఇటువంటి మంచి అవకాశాలను వారు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు, డీఐసీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీధర్, ఎంపీడీవో శ్రీహరిలు పలు సూచనలు చేశారు. రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుసాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి , తదితరులు ఉన్నారు.

శాడిస్టులా ప్రవర్తిస్తున్న అనిల్‌కుమార్ యాదవ్

నెల్లూరు ఆగస్టు 23, ప్రభాతవార్త-వైద్యం రానున్న ఎన్నికల్లో డిపాజిట్లు కూడా గల్లంతు అవుతాయనే భయంతో నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ ఓడిపోతాడనే భయంతో ఒక శాడిస్టులా ప్రవర్తిస్తున్నాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో శ్రీనివాసులురెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ గతంలో దొంగ ఓట్లతో తెలిచిన అనిల్, దొంగ ఓట్లను తొలగిస్తున్న టీడీపీ నాయకుల వ్యాపారాలను దెబ్బతీస్తున్నాడన్నారు. ఓటర్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులను, మహిళా నాయకుల భర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. విషయం తెలుసుకుని పోలీసుస్టేషన్‌కు వెళ్ళి సమాధానం అడిగితే చెప్పకుండా కోర్టుకు వెళ్ళాలని పోలీసులు వెళ్ళిపోతున్నారని, ఖాకీ దుస్తులను అడ్డంపెట్టుకుని దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు. పోలీసు వ్యవస్థపై తమకు నమ్మకం ఉందని, కొంతమంది పోలీసుల వల్ల ఆ వ్యవస్థకే కళంకం వస్తోందన్నారు. కొంతమంది పోలీసులు అనిల్ ఇంటి వద్ద ఉడిగం చేస్తున్నారని, అలాంటి వారు వాచ్‌మెన్ ఉద్యోగం చేసుకోవాలని ధ్వజమెత్తారు. అనిల్ చెప్పే మాటలు విని టీడీపీ నాయకులని అడ్డుకుంటున్న పోలీసులపై ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళతామని ఆయన హెచ్చరించారు. దొంగ ఓట్లను తొలగిస్తే అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. ఈ నాలుగేళ్ళలో అనిల్ అక్రమంగా సంపాయించిన కోట్లాది రూపాయలను నారాయణపై గెలిచేందుకు ఖర్చు పెట్టినా నారాయణ చేతిలో 50వేల ఓట్ల మెజార్టీతో అనిల్ నువ్వు ఓడిపోవడం ఖాయమని కోటంరెడ్డి జోస్యం చెప్పారు. అనిల్ టీడీపీ నాయకులపై ఎన్ని కేసులు పెట్టినా వాటిని తాము లెక్కపెట్టుకుంటామని, రానున్న ఎన్నికల్లో టీడీపీ రావడం ఖాయమని అప్పుడు అంతకంతకు నీ సంగతి తేల్చుతామని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సమావేశంలో నాయకులు జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, మొయినుద్దీన్, మహేంద్రరెడ్డి అలియాస్ చిన్నబ్బయ్య, నాగేంద్ర, సుజన్. పి అజయ్, జాఫర్‌షరీఫ్, పిట్టి సత్యనాగేశ్వరరావు, నగర అధ్యక్షుడు మామిడాల మధు, ఉచ్చి భువనేశ్వర్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణలో ట్రయేజ్ ఏర్పాటు

నెల్లూరు ఆగస్టు 23, ప్రభాతవార్త-వైద్యం నారాయణ ఆసుపత్రిలో అత్యవసర విభాగంలో నూతనంగా ట్రయేజ్‌ను బుధవారం ఆ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి హరిప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అత్యవసర విభాగాధిపతి డాక్టర్ గోపాల్, హరిప్రసాద్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న రోగులు ఆసుపత్రికి వచ్చినప్పుడు వ్యాధి తీవ్రతను బట్టి ప్రాధాన్యత క్రమంలో చికిత్స అందించేందుకు ఈ ట్రయేజ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. ప్రాణాంతకమైన వ్యాధులను త్వరితగతిన గుర్తించి వైద్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఏ ఆసుపత్రికైనా అత్యవసర విభాగం అనేది కీలకమన్నారు. ఈ ప్రారంభోత్సవంలో నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి శ్రీనివాసులురెడ్డి, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్ హరీష్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ్‌కాంత్, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుప్రజ, డాక్టర్ కె మంజుప్రభ, సూపర్ స్పెషాలిటీ వైద్యులు ఏజిఎం శేఖర్‌రెడ్డి, నర్సింగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని కలిసిన నెల్లూరు శ్రీనివాసులునాయుడు

నెల్లూరు ఆగస్టు 23, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని బుధవారం 19వ డివిజను మాజీ కార్పొరేటర్ నెల్లూరు సునీత, ఆమె భర్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరు శ్రీనివాసులునాయుడులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శ్రీధర్‌రెడ్డిని శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందించి సత్కరించారు.

కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో అష్టలక్ష్మి పీఠం స్వామి భేటి

నెల్లూరు ఆగస్టు 23, ప్రభాతవార్త వైద్యం నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో అష్టలక్ష్మి పీఠం శ్రీ గోదా చరణమంజీరా శ్రీ పీఠాంబరం రఘునాథ చార్య స్వామి బుధవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వచ్చే కార్తీకమాసం నెల్లూరులో నిర్వహించబోతున్నామని అష్టలక్ష్మీ యాగాన్ని గురించి వారు చిర్చించారు. రాష్ట్రలో ఇప్పటికే స్వామివారు 21 శ్రీ అష్టలక్ష్మి యాగాలు నిర్వహించారు. అష్టలక్ష్మి యాగం నెకల్లూరులో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని స్వామి వారు అన్నారు. అందుకు తనవంతుగా పూర్తి సహకారం అందిస్తానని స్వామి వారు శ్రీధర్‌రెడ్డికి తెలిపారు. అనంతరం స్వామివారు ప్రత్యేకంగా ఎమ్మెల్యేకి ఆశీర్వచనాలు అందచేశారు.

ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని వరలక్ష్మి వ్రతానికి ఆహ్వానించిన వీరబ్రహ్మయ్య స్వామి

కావలి రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త కావలి రూరల్ మండలం రాజువారిచింతలపాళెం గ్రామంలోని శ్రీశ్రీ విజయదుర్గా ఆస్థాన పీఠంలో ఈ నెల 25వ తేది శుక్రవారం నిర్వహించనున్న సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొనాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని శక్తిపీఠం వీరబ్రహ్మయ్య స్వామి,గ్రామ పెద్దలు ఆహ్వానించారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో వారు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని కలిసి ఆహ్వానపత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈ వరలక్ష్మి వ్రతంలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని బ్రహ్మయ్య స్వామి కోరారు.

ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ఘనస్వాగతం పలికిన 29వ వార్డు ప్రజలు

కావలి, ఆగస్టు 23 ప్రభాతవార్త గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా బుధవారం కావలి పట్టణంలోని 29వ వార్డుకి విచ్చేసిన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ఆ వార్డు ఇన్‌చార్జ్ పెనుమల్లి అశోక్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలు ఘనస్వాగతం పలికారు. మేళతాళాలతో, భారీ బాణాసంచా శబ్దాల మధ్య స్వాగతం పలికి దుశ్శాలువాలు, పూలమాలలతో, గజమాలతో ఘనంగా సత్కరించారు. ప్రతి ఇంటి వద్ద మహిళలు దిష్టితీసి బొట్టుపెట్టి హారతులు పట్టారు. ఆంధ్రకేసరి పాఠశాలకు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి వెళ్లారు. టీచర్ అవతారం ఎత్తి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. పాఠశాలలో భోజనం, మరుగుదొడ్లు, ఆటలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో పాఠశాలలో అన్ని వసతులు కల్పించడం జరిగిందని విద్యార్థులు ముక్తకంఠంతో తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు అందజేశారు. సమస్యలు ఏమైనా వుంటే తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కులమతాలకు, పార్టీలకు, వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తూ నేనున్నానని భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరలా సియం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి తహశీల్దార్ కె.మాధవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కిరణ్, వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, కనపర్తి రాజశేఖర్, వేమిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, నాయుడు రాంప్రసాద్, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, కుందుర్తి శ్రీనివాసులు, తిరివీధి ప్రసాద్, గుర్రం వెంకటేశ్వర్లు(జివి), షేక్ నాయబ్ రసూల్, మండలి కృష్ణారావు, కేతిరెడ్డి బాలకృష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు, వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇస్రో శాస్త్రవేత్తలకు ఎంపీ వేమిరెడ్డి అభినందనలు

నెల్లూరు సిటీ, ఆగష్టు 23,ప్రభాతవార్త చంద్రయాన్-3 ప్రాజెక్టు విజయవంతం అయిన నేపథ్యంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇస్రో శాస్త్రవేత్తలకు, ఉమ్మడి నెల్లూరు జిల్లాకు గర్వకారణం అయిన షార్ కేంద్రం శాస్త్రవేత్తల బృందానికి అభినందనలు తెలిపారు. ఈ ప్రాజెక్టు సక్సెస్‌లో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం మనకు ఎంతో గర్వకారణమని ప్రశంసించారు. ఎంతో క్లిష్టమైన సాఫ్ట్ ల్యాండింగ్ పక్రియను విజయవంతంగా నిర్వహించిన ఇస్రో శాస్త్రవేత్తలు ఘనత భావి తరాలకు స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. చంద్రుడి దక్షిణ ధృవంపై కాలు మోపిన తొలి దేశంగా భారత్ నిలవడం మరింత ఆనందాన్ని ఇస్తోందన్నారు. ఈ విజయంతో అంతరిక్ష రంగంలో మన దేశం తన శక్తి సామర్థ్యాలు మరోసారి ప్రపంచానికి చాటినట్లయిందని అన్నారు. ఈ విజయంతో అంతరిక్ష రంగంలో మన దేశం తన శక్తి సామర్థ్యాలు మరోసారి ప్రపంచానికి చాటినట్లయిందని అన్నారు. ఈ విజయం ప్రపంచ దేశాలకు మార్గదర్శి అనడంలో సందేహం లేదన్నారు.

భారతీయుల కల సాకారమైంది

నెల్లూరు ఆగస్టు 23, ప్రభాతవార్త-వైద్యం కోట్లాది భారతీయుల కల సాకారమైందని వ్యోమనౌక చంద్రుడి దక్షిణ ధృవంపై అడుగుపెట్టిందని, చంద్రయాన్-3 విజయం భారత దేశానికి అరుదైన కీర్తి కిరీటమని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీహరికోటలోని షార్ ప్రయోగ వేదిక నుండి రోదసిలోకి దూసుకెళ్ళిన చంద్రయాన్-3 చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండ్ అయ్యి ప్రపంచ రికార్డు సాధించిందన్నారు. ఈ విజయంతో భారత్ చరిత్రలో నిలిపోతుంద న్నారు. ఇస్రో ప్రపంచంలోనే గొప్ప అధ్యయన, ప్రయోగ కేంద్రంగా నిలిచి అంతరిక్ష ప్రయోగాలకు కొత్త దిక్సూచిగా నిలవడమే కాకుండా, అనేక ఆర్థిక ప్రయోజనాలకు ఇది బాటలు వేసిందన్నారు. ఇలాంటి మరెన్నో ప్రయో గాలకు స్ఫూర్తి కావాలని ఆయన ఆకాంక్షించారు. చంద్రయాన్-3 విజయవంతం అయ్యి పరిశోదన రంగంలో మరో మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, సిబ్బందికి, ఇంతటి ప్రయోగానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ఆయన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ముస్లింలపై కేసులు బనాయించే వారిని ముస్లిం ద్రోహి అనక ఏమనాలి

నెల్లూరుటౌన్,ఆగస్ట్23,ప్రభాతవార్త:ముస్లింలపై పనికట్టుకొని కేసులు బనాయించే వారు ఎవరైనాసరే వారిని ముస్లిం ద్రోహులు అని అంటారు.అలాకాకపోతే ఏమనాలో మీరేచెప్పాలని ముస్లిం హక్కుల పోరాటసమితి రాష్ట్ర కార్యదర్శి హఫీజ్ అబ్దుల్ అజీజ్‌మౌలాన పేర్కొన్నారు.నెల్లూరు నగరంలోని టెక్కేమిట్టలో గల భవాని హోమ్స్‌లో బుధవారం ఆయన సహచరులతో కలసి పత్రికా విలేఖర్ల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. ఎన్.ఆర్.సి,యు.సి.సిలకు పార్లమెంటులో మద్దతు తెలిపి ముస్లింద్రోహిగ ఆదాల మారారని అన్నారు.ముస్లిం సమాజాన్ని అవమానపరచేలా వందలసంఖ్యలో పోలీసులను గోష,పరదా వుండే ప్రాంతానికి పంపారని ఇలాంటి వారిని ముస్లింద్రోహి అని ముమ్మాటికి అంటామని స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఇప్పటి వరకు ఇలాంటి సంఘటనలు చూడలేదని అన్నారు.ముస్లిం చేతనే మరో ముస్లింమీద కేసు బనాయించారని అలాగే మౌలాన అయిన తనపై ముస్లింలచే ప్రెస్‌మీట్ పెట్టించడం ఎంతవరకు ఆదాలకు సమంజసమని ప్రశ్నించారు.గతంలో వై.ఎస్ రాజశేఖరరెడ్డిపై అభిమానంతో గెలిపించడం జరిగిందని ప్రస్తూత పరిస్థితులను బట్టి సార్వత్రిక ఎన్నికల్లో ఆదాల మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఈసారి ఎన్నికల్లో వార్డు సభ్యులుగ కూడ గెలవలేరని అన్నారు.మౌలాన అయిన తనను తాటతీస్తానని అనిపిస్తావ నీకు దమ్ము, ధైర్యం వుంటే ఎప్పుడైనాసరే నగరంలోని జెండావీధికి వస్తే తాను అక్కడే వుంటాను వచ్చి తోలుతీసి పోవాల్సిందిగా ఆదాలపై ఆయన సవాల్‌విసిరారు.మౌలాన అంటే అంత చులకనగ వుందా భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వారిలో మౌలానాలు ముక్తిలే మీరు చరిత్ర తెలిసినట్లు లేదు తెలిసుకొని మాట్లాడండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జామియత్ ఉల్మా అల్‌హింద్ జిల్లా కార్యదర్శి మౌలాన అబ్దుల్‌అఫీజ్,సయ్యద్‌అబ్దుల్ షుకూర్,షేక్‌చాంద్‌బాష,షేక్‌నజీర్,షేక్ మున్న,షేక్‌ముజాహిద్దీన్,షేక్.సుహేల్,తదితరులు పాల్గొన్నారు.